## కొనసాగుతున్న పరీక్షలు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 7: జిల్లాలో సోమవారం ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు సజావుగా జరిగాయి. జిల్లాలోని 30 పరీక్ష కేంద్రాల్లో 7,544 మంది విద్యార్థులకు 7,066 మంది హాజరు కాగా, 478 మంది గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్ నోడల్ అధికారి సత్యనారాయణ తెలిపారు. జనరల్‌లో 6,913 మందికి 6,491 మంది హాజరయ్యారు. 422 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్‌లో 631 మందికి 575 మంది హాజరు కాగా, 56 మంది గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా హాజరు 94 శాతంగా నమోదైనట్లు తెలిపారు.

## జడ్పీటీసీ విరాళం



ఆలయ కమిటీ సభ్యులతో జడ్పీటీసీ మహేశ్‌గుప్తా

శివ్వంపేట, మార్చి 11 : మండలంలోని మగ్దుంపూర్ గ్రామంలో పోచమ్మ ఆలయ నిర్మాణానికి జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా రూ. 51వేల నగదును విరాళంగా సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మగ్దుంపూర్ మాజీ సర్పంచ్ సోము అశోక్, కుమార్, షాబొద్దీన్, అన్వర్, నాయకులు గిరిబాబు, శ్రీనివాస్, హన్మంత్, నర్సింహులు, స్వామి, చెన్నయ్య, రాజశేఖర్, రాజు పాల్గొన్నారు.

## పరామర్శ

చేగుంట, మార్చి 11 : నార్సింగి మండలంలోని వల్లూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఆనందాస్ మహేశ్ ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని సోమవారం ఎంపీపీ సబితారవీందర్, జడ్పీటీసీ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాబు, ఎంపీటీసీలు సత్యనారాయణ, వాహిద్ తదితరులు పరామర్శించారు.

## విద్యార్థులకు పతకాలు

రామాయంపేట, మార్చి 11 : రామాయంపేటలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు మెదక్ పట్టణంలో నిర్వహించిన కరాటే పోటీల్లో సత్తా చాటారు. పోటీల్లో 21 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 11మంది బంగారు పతకాలు, ఆరుగురు వెండి పతకాలు, నలుగురు కాంస్య పతకాలు సాధించారు. పతకాలను గెలుచుకున్న విద్యార్థులను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతో పాటు ప్రిన్సిపాల్ అంతుల్‌జమాల్ ఆస్రా, ఉపాధ్యాయురాలు అనురాధ, కరాటే కోచ్ హరి అభినందించారు.

## పౌష్టికాహార వారోత్సవాలు

రామాయంపేట, మార్చి 11 : రామాయంపేట మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం పౌషికాహార వారోత్సవాలు, సీమంతాలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందించే పౌష్టి కాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు తెలిపారు.

## వ్యక్తి ఆత్మహత్య..

చేగుంట, మార్చి 11 : కుటుంబ సమస్యలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన గొల్లపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. గొల్లపల్లికి చెందిన చెంది స్వామి(33) డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఎనిమిదేండ్ల క్రితం వర్ధరాజుపల్లికి చెందిన కల్యాణితో వివాహం జరిగింది, వీరికి ఇద్దరు పిల్లలు. మూడు నెలల క్రితం భార్యాభర్తలకు గొడవ జరగడంతో భార్య పుట్టింటికి వెళ్లింది. కుటుంబ సమస్యలతో మనస్తాపం చెందిన స్వామి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి ముత్యాలు ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాల్‌రాజు తెలిపారు.

## టిప్పర్ బోల్తా.. డ్రైవర్ మృతి

అల్లాదుర్గం, మార్చి 11 : టిప్పర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన ఘటన మండంలోని ముస్లాపూర్‌లో చోటుచేసుకుంది. ఎస్సై ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాలు.. బీహార్‌కు చెందిన రాజీ అహమ్మద్ (44) అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్ క్రషర్‌లో టిప్పర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. సోమవారం టిప్పర్ నడుపుతుండగా అదుపుతప్పి పక్కన ఉన్న గుంతలో పడడంతో అహమ్మద్ అక్కడికక్కడే మృతి చెందాడు.


**PUBLIC NOTICE**

Under the instructions of my client, **Mrs.JoduKavithavas,** this notice is hereby given to the generalpublic; that my client is the owner of Open Plot admeasuring 104.0 Sq.Yards in Survey No:428/^B situated at Toopran Village and Mandal, Medak District, Telangana State within the limits of Toopran Municipality having purchased the same vide Registered Sale deed bearing Doc. No. 2143 of 2021 dated 01.07.2021 andhas lost/misplaced her original link title deed i.e., Registered Sale Deed bearing doc no.6952 of 2018 dated 19.11.2018 in favour of Mr.B.Shankar.

Further it is informed that, any person finding the above-mentioned Title Deed, may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone; any person/(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within 7 days from the date of publication of this notice with relevant documents in support of their claim; as otherwise my client will proceed, treating no claims whatsoever in nature, over the said property.

Sd/- **Mr.SRIRAM REGANI,** Advocate
Flat no.307, MNKS Vittals Central Court, New Bhoiguda, Secunderabad-500003,
**Cell no. 9849781090**
E-Mail:sriramregani@gmail.com


# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్, మార్చి 11 (నమస్తే తెలంగాణ) : ప్రజావాణికి వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. పెండింగ్ దరఖాస్తులకు సరైన కారణాలను వివరిస్తూ నివేదిక ఇవ్వాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి వచ్చినవారు పదే పదే రావద్దని, సమస్య పరిష్కారం కాకుంటే సరియైన వివరణను ఫిర్యాదుదారుడికి వివరించాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణికి అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం100 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 35, డీఆర్డీవోకు 11, ఇతర శాఖలకు 54 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు రమేశ్, వెంకటేశ్వర్లు, డీఆర్డీవో పీడీ శ్రీనివాస్‌రావు, జడ్పీసీఈవో ఎల్లయ్య, మైన్స్ ఏడీ జయరాజ్, డీఏవో గోవింద్, పరిశ్రమల శాఖ జీఎం కృష్ణమూర్తి, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్‌రావు, క్రీడల అధికారి నాగరాజు, సివిల్ సప్లయ్ అధికారి బ్రహ్మారావు పాల్గొన్నారు.

**ఎస్పీ కార్యాలయంలో..**

మెదక్ అర్బన్, మార్చి 11 : అర్జీదారుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని పోలీసు అధికారులను ఎస్పీ డాక్టర్ బాల స్వామి ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. రామయంపేటకు చెందిన మహమ్మద్ రఫీ తన చికెన్ షాపును కొందరు ధ్వంసం చేశారని, వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఫిర్యాదు చేశాడు. ఫిర్యాది సమస్యలపై స్పందించాలని ఎస్పీ ఆదేశించారు. పోలీస్‌స్టేషన్‌లో ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయాలని సూచించారు.



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్లు

# కేసీఆర్‌ను కలిసిన శశిధర్‌రెడ్డి

పాపన్నపేట, మార్చి 11: మాజీ సీఎం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. శశిధర్‌రెడ్డి కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత మొదటిసారిగా కేసీఆర్‌ను కలిశారు.



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

**కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు**

అల్లాదుర్గం, మార్చి 11: మాజీ సీఎం కేసీఆర్‌ను బీఆర్ఎస్ అల్లాదుర్గం నాయకులు హైదరాబాద్‌లో కలిశారు. వారిలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా నాయకుడు గోపాల్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మోహన్‌రాథోడ్ ఉన్నారు.



మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

# తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

నిజాంపేట, మార్చి 11 : మండలంలోని నస్కల్ గ్రామంలో ఎస్సీ కాలనీలో మిషన్ భగీరథ నీరు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తాగునీటి సమస్యను నమస్తే తెలంగాణ దినపత్రిక 'తాగునీటి కోసం మహిళ తండ్లాట' అనే కథనం ప్రచురించగా, అధికారులు స్పందించారు. సోమవారం ఉదయన్నే గ్రామ ప్రత్యేకాధికారి శరత్, మిషన్ భగీరథ ఏఈ భిక్షపతి నస్కల్ గ్రామంలో పర్యటించారు. వేసవి దృష్ట్యా మిషన్ భగీరథ నీటితోపాటు పంచాయతీ బోరుబావుల ద్వారా కూడా తాగునీటిని అందిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. నీటి సమస్యను వెలుగులోకి తెచ్చిన నమస్తే తెలంగాణ దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.



నస్కల్‌లో మహిళలతో మాట్లాడుతున్న మిషన్ భగీరథ ఏఈ భిక్షపతి

# రేపటి నుంచి 'కుష్టు'పై సర్వే

మెదక్, మార్చి 11 (నమస్తే తెలంగాణ) : కుష్టు వ్యాధి నివారణపై వైద్యారోగ్యశాఖ చర్యలు చేపట్టింది. బుధవారం నుంచి 27వ తేదీ వరకు ఆశ కార్యకర్తలతో ఇంటింటి సర్వే నిర్వహించాలని ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా శరీరంపై మొద్దుబారిన మచ్చలు ఉన్నవారిని గుర్తించనున్నారు. అనుమానితులను వెంటనే జిల్లా కేంద్ర దవాఖాన లేదా పీహెచ్‌సీలకు తరలించి వైద్యపరీక్షలు చేయిస్తారు. జాతీయ కుష్టు నిర్మూలనలో భాగంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా సర్వే చేపడుతున్నారు. ఇందులో భాగంగా కలెక్టరేట్‌లో వైద్యులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఇప్పటి వరకు మెదక్ జిల్లాలో 30 మందిని వ్యాధిగ్రస్తులను గుర్తించారు.

**జిల్లాలో 7.78 లక్షల జనాభా**

మెదక్ జిల్లాలో 7.78,282 లక్షల జనాభా ఉండగా, 1,72,952 నివాసాలున్నాయి. 20 పీహెచ్‌సీలు ఉండగా, 554 మందితో బృందాలను నియమించారు. వీరిని పర్యవేక్షించేందుకు 157 మంది సూపర్‌వైజర్లను నియమించారు. గ్రామాల్లో ప్రతి రోజూ ఉదయం 6 నుంచి 9:30 గంటల వరకు సర్వే నిర్వహిస్తారు. ఇదిలా ఉండగా.. 2018–19లో 53 మంది వ్యాధిగ్రస్తులను గుర్తించగా, 2019–20లో 70 మంది, 2020–21లో 18 మంది, 2021–22లో 27 మంది, 2022–23లో 36 మందిని గుర్తించగా, 2024 ఇప్పటి వరకు 30 మందిని గుర్తించారు.

# బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే



వెంకటాయపల్లిలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

- రుణమాఫీ చేసి ఓట్లడగాలి
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

తూప్రాన్, మార్చి 11 : తెలంగాణ రాష్ట్రం ఉన్నంత వరకు బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సోమవారం వెంకటాయపల్లి చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నేత లంబ రమేశ్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ, కిష్టాపూర్‌లో శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ మహారాజ్ మత సామరస్యాన్ని పాటిస్తూ పరిపాలన చేసిన నాయకుడు అన్నారు. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటే అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రూ.2లక్షల రుణ మాఫీ చేసిన తర్వాతే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడగాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీలు రాణి సత్యనారాయణగౌడ్, మాదాసు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వెంకటమ్మ, నేతలు రమేశ్, కృష్ణారెడ్డి, సతీశ్‌చారి, చక్రవర్తి, శ్రీనివాస్, చంద్రారెడ్డి, ఆంజనేయులు, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ భేష్

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**

కౌడిపల్లి/ శివ్వంపేట, మార్చి 11 : మిషన్ భగీరథపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారం సరికాదని నర్సాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందుతుందని, అధికారులు ప్రోటోకాల్ పాటించకపోతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హెచ్చరించారు. సోమవారం కౌడిపల్లిలో ఎంపీపీ రాజునాయక్ అధ్యక్షత సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడారు. ప్రత్యేకాధికారులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలన్నారు. గత సమావేశంలో తీర్మానాలు చేసిన అభివృద్ధి పనులను అమలు చేయకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ఉపాధి పథకంలో కౌడిపల్లి మండలానికి 33 పనులకు రూ.1.42 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. కౌడిపల్లికి సామాజిక ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి రావడంతో ఇక్కడ ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంకట్రావుపేటకు తరలించాలని సభ్యులు తీర్మానం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పాటించాలని అధికారులకు సూచించాచారు. సమావేశంలో జడ్పీటీసీ కవితాఅమర్‌సింగ్, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, మండల కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ హైమద్ పాల్గొన్నారు.



కౌడిపల్లి మండల పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

**గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా..**

శివ్వంపేట మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించి, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సెహగల్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో లింగోజీగూడ, పిల్లుట్ల గ్రామాల్లో ఏర్పాటు చేసిన సోలార్ లైట్లు, పిల్లుట్ల పెద్ద చెరువు కట్ట మరమ్మతులను ఎమ్మెల్యే ప్రారంభించారు. రెడ్యతండాలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. చండి గ్రామంలో కుమ్మరి మహేందర్‌ను పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ హరికృష్ణ, జడ్పీటీసీ మహేశ్ గుప్తా, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, సెహగల్ సంస్థ ప్రతినిధులు సునీల్, నారాయణ, సాయికుమార్, రాహుల్, గంగాధర్, స్వామి, మహేందర్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, ఆంజనేయులు, హర్జానాయక్ ఉన్నారు.

**బీరప్పను దర్శించుకున్న ఎమ్మెల్యే**

వెల్దుర్తి, మార్చి 11: వెల్దుర్తి పంచాయతీలోని శేరీలలో జరుగుతున్న బీరప్ప ఉత్సవాలకు ఎమ్మెల్యే సునీతారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ రమేశ్‌గౌడ్, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, నాయకులు అశోక్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, వెంకటేశం, శేఖర్ తదితరులు ఉన్నారు.



రెడ్యతండాలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, తదితరులు

## సందడిగా ఫిట్‌నెస్ రన్

నిజాంపేట, మార్చి 11: నిజాంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం నారిశక్తి ఫిట్‌నెస్ రన్ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ సీడీపీవో స్వరూప అధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీపీ సిద్ధిరాములు, మాజీ ఉప సర్పంచ్ బాబు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కిష్టారెడ్డి హాజరయ్యారు. విద్యార్థినులకు రన్నింగ్ పోటీలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఇన్‌చార్జి హెచ్‌ఎం మహేందర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



కౌన్సిలర్లు, మెప్మా సిబ్బందితో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 11 : సృష్టికి మూలం స్త్రీ.. స్త్రీ లేకుంటే విశ్వం లేదని మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకుని సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మహిళా కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు శక్తి స్వరూపులని, అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. మెదక్ కౌన్సిల్‌లో 32 స్థానాలు ఉంటే 18 స్థానాల్లో మహిళలు, ఇద్దరు కోఆప్షన్ సభ్యురాలుగా ఉన్నారన్నారు. రిజర్వేషన్ స్థానాల్లోనే కాకుండా జనరల్ స్థానాల్లో సైతం మహిళలు పోటీపడుతున్నట్లు తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 33 శాతం ఉన్న మహిళా రిజర్వేషన్‌ను 50 శాతానికి పెంచారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్ష్మి, గాయత్రి, కల్యాణి, జయశ్రీ, యశోధ, రుక్మిణి, లలిత, శంసున్నిషా బేగం, మేఘమాల, రుక్మిణి, లక్ష్మీనారాయణగౌడ్, శ్రీనివాస్, సమియొద్దీన్, వసంత్‌రాజ్, కమిషనర్ జానకీరామ్‌సాగర్, డీఈ మహేశ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేశ్, రెవెన్యూ అధికారి అర్షద్, సిబ్బంది చంద్రమోహన్, మెప్మా పీఆర్పీ సునీత పాల్గొన్నారు.



చండూర్ రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

## వైభవంగా రథోత్సవం

చిలిపిచెడ్, మార్చి 11 : మండలంలోని చండూర్ రామలింగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని ఆదివారం రాత్రి రథోత్సవం నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామలింగేశ్వర స్వామి రథోత్సవం తిలకించడానికి వివిధ పార్టీల నాయకులు, వివిధ ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## గురుపాదగుట్ట ఉత్సవాలు ప్రారంభం

పెద్దశంకరంపేట, మార్చి 11 : పెద్దశంకరంపేట పట్టణ శివారులోని కట్టమైసమ్మ గురుపాదగుట్ట శివాలయంలో సోమవారం ఉత్సవాలు ప్రాంభమయ్యాయి. మొదటి రోజు పుణ్యహవచనం, హోమం, భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామికి రుద్రాభిషేకం, అన్నపూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నెల 12న ఉదయం పార్వతీపరమేశ్వరుల కల్యాణం, సాయంత్రం ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త సంగమేశ్వర్, ఆలయ కమిటీ అధ్యక్షులు కనకరాజు, పూజారి దత్తాత్రేయశర్మ తెలిపారు.

# నర్సాపూర్‌లో తైబజార్‌కు వేలం

నర్సాపూర్, మార్చి 11: మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అధ్యక్షతన సోమవారం మున్సిపల్ కార్యాలయంలో తైబజార్‌కు వేలంపాటను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జైత్‌రాం నాయక్ మాట్లాడుతూ.. 2024–25 ఆర్థిక సంవత్సరానికి తైబజార్, పశువుల చిట్టి, వధశాలకు వేలం పాట నిర్వహించామన్నారు. తైబజార్‌ను రూ.23.10 లక్షలకు కోలా సందీప్, పశువుల చిట్టిని చింతకుంట శ్రీకాంత్ రూ. 1.55 లక్షలకు వేలం పాడి కైవసం చేసుకున్నట్లు తెలిపారు. వధశాలకు డిపాజిట్లు రాక పోవడంతో ఈ నెల 13న వేలం పాట నిర్వహిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు యాదగిరి, రాంచందర్, నాయకులు రమేశ్‌యాదవ్, దావూద్, ఆంజనేయులుగౌడ్, భిక్షపతి, మున్సిపల్ సిబ్బంది శ్రీరామ్, నగేశ్, మురళీ, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

## అల్లాదుర్గం పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేయాలి

అల్లాదుర్గం, మార్చి 11 : అల్లాదుర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకలకు అప్‌గ్రేడ్ చేయాలని బీఆర్ఎస్ నాయకుడు బ్రహ్మం కోరారు. 161వ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఆరోగ్య కేంద్రం భవనాన్ని సగం వరకు కూల్చి వేశారని తెలిపారు. దవాఖానలో కేవలం నాలుగు బెడ్లు ఉండడంతో రోగులకు వైద్య సేవలు అందడం లేదన్నారు.వైద్యాధికారులు స్పందించి అల్లాదుర్గం దవాఖానను 30 పడకలకు అప్‌గ్రేడ్ చేయాలని కోరారు.

# ఏడుపాయల ఆదాయం రూ.61.18 లక్షలు

పాపన్నపేట, మార్చి 11: ఏడుపాయల 14 రోజుల జాతరకు భక్తుల నుంచి రూ.61.18లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ బాలాగౌడ్, ఈవో మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆలయంలో హుండీ లెక్కింపును రాజరాజేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో గోకుల్ షెడ్‌లో నిర్వహించారు. దేవాదాయ, ధర్మాధాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్, ఇన్‌స్పెక్టర్ రంగారావు పర్యవేక్షణలో లెక్కింపు కొనసాగింది. బంగారు, వెండి వస్తువులు మినహా నగదు రూపంలో రూ. 24.75 లక్షలు వచ్చాయి. ప్రసాద విక్రయాల ద్వారా రూ.25 లక్షలు, ప్రత్యేక దర్శనాల ద్వారా రూ.9.95 లక్షలు, కేశఖండనం ద్వారా రూ.59 వేలు, ఒడిబియ్యం ద్వారా రూ. 77 వేలు, ఇతర కార్యక్రమాల ద్వారా రూ.36.42 లక్షలు, మొత్తంగా రూ. 61.18 లక్షలు వచ్చినట్లు వివరించారు. హుండీ లెక్కింపులో ఆలయ పాలక మండలి సభ్యులతోపాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ

చిన్నశంకరంపేట, మార్చి 11 : బాధిత కుటుంబాలను సోమవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పరామర్శించారు. కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన సిద్ధిరాంరెడ్డి ఇటీవల మృతి చెందగా, కుటుంబ సభ్యులను పరామర్శించారు. సూరారం మాజీ సర్పంచ్ చిలుక నాగరాజు తండ్రి, ఇదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ప్రభాకర్ తల్లి మృతి చెందగా, బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం రుద్రారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త శ్రీనివాస్ తండ్రి మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పరామర్శించారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు, వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు లక్ష్మణ్, పోచయ్య, నాయకులు ఉపేందర్‌రెడ్డి, సుధాకర్‌నాయక్,రవి పాల్గొన్నారు.



సిద్ధిరాములురెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## వార్డుకు రూ.10 లక్షలు



సీసీ రోడ్లు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

నర్సాపూర్, మార్చి 11: మున్సిపాలిటీలోని 15 వార్డులకు ఒక్కో వార్డులో వివిధ అభివృద్ధి పనులకు రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయించినట్లు మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తెలిపారు. నర్సాపూర్‌లోని 7, 12వ వార్డుల్లో చేపట్టిన సీసీరోడ్ల నిర్మాణ పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 వార్డులకు మొత్తం రూ. 1.50 కోట్లు కేటాయిస్తూ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేశామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వనదుర్గ ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

మెదక్, మార్చి 11 (నమస్తే తెలంగాణ) : యాదగిరిగుట్ట తరహాలో ఏడుపాయల వన దుర్గభవానీ ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మెదక్ నియోజక వర్గంలో హన్మంతరావు సోమవారం పర్యటించారు. ముత్తాయికోటలోని శివాలయం నిర్వహించిన శివపార్వతుల కల్యాణంలో హన్మంతరావు, సతీమణి వాణి పాల్గొన్నారు. అనంతరం ఏడుపాయల దుర్గాభవానీ మాతను దర్శించుకున్నారు. ఏడుపాయల అభివృద్ధిపై డెవలప్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేస్తామని, యాత్రికుల కోసం వంద గదులతో సత్రాలను నిర్మిస్తానన్నారు. అనంతరం హావేళీఘనపూర్ మండలం కూచన్‌పల్లిలో శేరి మహేందర్‌రెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

**ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత**

చిన్నశంకరంపేట, మార్చి 11 : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత నెలకొంటుందని మాల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. సోమవారం రుద్రారంలో సంగమేశ్వర స్వామి ఉత్సవాల్లో మైనంపల్లి హన్మంతరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ తదితరుల ఉన్నారు.



ఏడుపాయల ఆలయంలో పూజలో పాల్గొన్న మైనంపల్లి హన్మంతరావు

## ధ్యానంతో ప్రశాంతత

రామాయంపేట, మార్చి 11: మెడిటేషన్‌తో మానసిక ప్రశాంతత లభిస్తుందని తహసీల్దార్ రజినీకుమారి అన్నారు. సోమవారం గొల్పర్తి గ్రామంలో బ్రహ్మకుమారీస్ అధ్వర్యంలో శివపతాకాన్ని తహసీల్దార్ ఎగురవేశారు. ప్రతిఒక్కరూ రోజూ యోగా, ధ్యానం చేయాలని తహసీల్దార్ సూచించారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సభ్యులు సంతోష, ఇందిర, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ ఉన్నారు.

## పనులకు శంకుస్థాపన

చేగుంట, మార్చి 10 : నార్సింగి మండలకేంద్రంతోపాటు నర్సంపల్లి తండాలో వివిధ అభివృద్ధి పనులకు ఎంపీపీ సబితా రవీందర్, జడ్పీటీసీ కృష్ణారెడ్డి శంకుస్థాపన, ప్రారంబోత్సవాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాబు, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీపతి, రాంరెడ్డి, భూపతి, మాజీ సర్పంచ్‌లు చత్రీయానాయక్, బిక్యానాయక్, తాటికొండ సిద్ధు, భాషానాయక్, రాజు ఉన్నారు.